RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

2 జూలై 2023

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :117

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### బస్ లో మంటలు .. 25 మంది సజీవదహనం

ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు

తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఘటన

గాయపడిన 8 మంది పరిస్థితి కూడా విషమం

హైదరాబాద్(శుభ తెలంగాణ): మహారాష్ట్రలో ఓ బస్సులో మంటలు చెలరేగి 25 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో ఎనిమిదిమంది తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. 32 మంది ప్రయాణికులతో యావత్మాల్ నుంచి పూణె వెళ్తున్న బస్సు బుల్దానాలోని సమృద్ధి మహామార్గ్ ఎక్స్‌ప్రెస్ వేపై వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో జరిగిందీ ఘటన. మంటల ధాటికి బస్సు పూర్తిగా కాలిబూడిదైంది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా

వివరాలు 2లో..



## హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం స్పందించడం లేదు

ఎన్ని విజ్ఞప్తులు చేసినా స్పందించడం లేదని ఆగ్రహం

నర్సింగి వద్ద ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్ ప్రారంభించిన మంత్రి

దేశంలో ఏ నగరానికి లేని ప్రత్యేకత హైదరాబాద్ కు ఉందని వ్యాఖ్య



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైద రాబాద్ అభివృద్ధికి సహకరిం చాలని కేంద్రాన్ని కోరినా స్పందించడం లేదని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ వెళ్లి పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. ఈ క్రమంలో మెహిదీపట్నంలో స్కైవాక్ కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని అడిగామని కేటీఆర్ చెప్పారు. కొత్త లింక్ రోడ్లకు సహకరించాలని అడిగామని, జూబ్లీ బస్టాండ్ వరకు స్కైవాక్ కోసం

వివరాలు 2లో..

### జూన్‌లోనూ భారీగా జీఎస్టీ వసూళ్లు..
## రూ.1,61,497 కోట్లు..!




హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో మరోసారి వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోద య్యాయి. జూన్ నెలకు గానూ రూ.1,61,497 కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ రూపంలో రూ.31,013 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.38,292 కోట్లు, ఐజీఎస్టీ కింద రూ.80,292 కోట్లు చొప్పున వసూలైనట్లు తెలిపింది. గతేడాది జూన్‌లో రూ.1.44 లక్షల కోట్లు వసూళ్లు

వివరాలు 2లో..



## క్షమాపణ చెప్పకపోతే శవాలు కూడా దొరకవ్

### పొంగులేటికి వ్యతిరేకంగా ఖమ్మంలో పోస్టర్లు

- తన అనుచరుల శవాలు కూడా మిగలవన్న వార్నింగ్ పై పొంగులేటి స్పందన
- చట్టం మీ చుట్టమా కేసీఆర్ అని ప్రశ్నించిన పొంగులేటి
- తనకు, తను అనుచరులకు ఏమైనా జరిగితే కేసీఆర్ దే బాధ్యత అని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడమన్న పొంగులేటి

హైదరాబాద్(శుభ తెలంగాణ): మాజీ ఎంపీ పొంగులేటి అనుచరుల శవాలు కూడా మిగలవంటూ గుర్తు తెలియని వ్యక్తులు పోస్టర్లను విడుదల చేసిన ఘటన కలకలం రేపుతోంది. దీనిపై పొంగులేటి స్పందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. చట్టం మీ చుట్టమా? అని ప్రశ్నించారు. ఎంత మందిని చంపుతారో చంపండి మేమూ చూస్తామని ఛాలెంజ్ చేశారు. తనకు కానీ, తన కార్యకర్తలకు కానీ ఏమైనా జరిగితే కేసీఆర్ దే బాధ్యత అని చెప్పారు. తన అనుచరుల్లో ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని... తన కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. కొంత మంది పోలీసు అధికారులు బీఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని... వారంతా గులాబీ షర్టులు వేసుకోవాలని అన్నారు. ఇలాంటి అధికారులు రేపు శిక్షకు గురికాక తప్పదని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాను పోరాడుతానని తెలిపారు.

## పొంగులేటి అనుచరుల శవాలు కూడా మిగలవు

### ఖమ్మంలో కలకలం రేపుతున్న పోస్టర్లు

పొంగులేటిని టార్గెట్ చేస్తూ ఖమ్మంలో పోస్టర్లు

పువ్వాడపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరికలు

పోస్టర్లపై ఇంకా స్పందించని పొంగులేటి





హైదరాబాద్(శుభ తెలంగాణ):తెలంగాణ శాసనసభకు ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. రోజురోజుకూ మలుపులు తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఉత్కంఠను రేపుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మరోవైపు రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రాజకీయాలు మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.

వివరాలు 2లో..

## టీటీడీ ఆలయాలలో యూపీఐ చెల్లింపులకు ఏర్పాట్లు

- టీటీడీ స్థానిక ఆలయాలతో పాటు ఉపఆలయాల్లో యూపీఐ చెల్లింపులు!
- పలు సేవలకు త్వరలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు
- ఫోన్ పే, డెబిట్ కార్డు చెల్లింపులకు కూడా జేఈవో ఆదేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): శ్రీవారి భక్తులకు శుభవా ర్త. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్థానిక ఆలయాలతో పాటు ఉప ఆలయాల్లో యూపీఐ చెల్లింపులకు అవకాశం కల్పిస్తున్నారు.

వివరాలు 2లో..

## బీజేపీకి ఇవాళ ప్రజల ఆశీర్వాదం దొరికే సందర్భం ఆసన్నమైంది

పార్టీ మారనున్నారంటూ ఈటలపై ప్రచారం

ఎప్పటికప్పుడు బీజేపీ పట్ల విధేయత చాటుకునే ప్రయత్నం చేస్తున్న ఈటల

తాజాగా ఓ ప్రకటన విడుదల

మోదీ నాయకత్వంలో ఓ సైనికుడిలా పనిచేస్తానని వెల్లడి

హైదరాబాద్(శుభ తెలంగాణ): పార్టీ మారే అవకాశాలున్నాయం టూ తనపై జరుగుతున్న ప్రచారా న్ని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేం దర్ సందర్భం వచ్చినప్పుడల్లా ఖండిస్తూనే ఉన్నారు. బీజేపీ పట్ల తన విధేయతను చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఆయన తాను బీజేపీలో ఉంటానని పరోక్షంగా చెబుతూ ఓ ప్రకటన



విడుదల చేశారు. బీజేపీ కార్యకర్త లు, నేతలు, సర్పంచి నుంచి పార్లమెంట్ సభ్యుని

వివరాలు 2లో..

## కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలతో ముస్తాబైన ఖమ్మం..

### ప్రత్యేక ఆకర్షణగా హోర్డింగులు, భారీ కటౌట్‌లు



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రానుండడంతో రాష్ట్రంలోని అన్ని దార్లు ఖమ్మం నగరం వైపే పరుగులు తీస్తున్నాయి. అగ్రనేత రాహుల్ గాంధీనే భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభకు హాజరవుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ఈ సభను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. సుమారు ఐదారు లక్షల మందితో

వివరాలు 2లో..

## ఆ పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని ప్రధాని మోదీ హెచ్చరిక



ఎన్నికల కోసం ఫేక్ గ్యారెంటీతో పార్టీలు సిద్ధమవుతున్నాయని ఆగ్రహం

అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ సహా పలు కుటుంబ పార్టీలు ఒక్కటవుతున్నాయని ధ్వజం

నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎరాడికేషన్ మిషన్ 2047 లాంచ్

వివరాలు 2లో..

### కాంగ్రెస్ టికెట్ ఇవ్వకుంటే నువ్వు ఎమ్మెల్యే అయ్యేటోడివా.?



హైదరాబాద్(శుభ తెలంగాణ): మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై తీవ్ర విమర్శలు చేశారు ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క. ఏ పార్టీ నుంచి మంత్రి అయ్యారో చెప్పాలని పువ్వాడకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ బీఫామ్ ఇవ్వకుంటే పువ్వాడ అజయ్ ఎమ్మెల్యే అయ్యేవారా? అంటు ప్రశ్నించారు. ఖమ్మం అంటేనే పోరాటాల గడ్డ, కాంగ్రెస్ కు అడ్డా అని అన్నారు. ఖమ్మంలో జరగనున్న జన గర్జన సభకు

వివరాలు 2లో..

# ఆ పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని ప్రధాని మోదీ హెచ్చరిక

హైదరాబాద్ :ఎన్నికల కోసం ఫేక్ గ్యారెంటీలతో కొన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యప్రదేశ్ షాడోల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. రాజకీయంగా తమకే గ్యారెంటీ లేని కొన్ని పార్టీలు కొత్త పథకాలు, ఫేక్ గ్యారెంటీలతో సిద్ధమవుతున్నాయన్నారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ సహా పలు కుటుంబ పార్టీలు ఒక్కటవుతున్నాయన్నారు. ఇప్పటికే ఇచ్చిన ఎన్నికల హామీని ఆయా పార్టీలు అమలు చేయడం లేదన్నారు. గతంలో ఒకరినొకరు తిట్టుకున్న పార్టీలు ఇప్పుడు పాట్నా వేదికగా ఒక్కటయ్యాయని దుయ్యబట్టారు. వారి కలయికకు కూడా గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. హామీల విషయంలో బీజేపీ భిన్నంగా ఉంటుందని, హామీ ఇస్తే అమలు చేస్తామన్నారు. పేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యమని హామీ ఇచ్చి, నెరవేర్చామన్నారు. అలాగే రైతులకు పీఎం కిసాన్ పేరిట పెట్టుబడి సాయం హామీ ఇచ్చి, నెరవేర్చామన్నారు. కాగా, ఈ సందర్భంగా ప్రధాని మోదీ అనీమియాను పారద్రోలే లక్ష్యంతో నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎరాడికేషన్ మిషన్ 2047ను లాంచ్ చేశారు.

## విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోరా



వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాధపురం లో ఉన్న. సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో తెలంగాణ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు. నాయిని భరత్ సంగం నాయకులతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న. అధికారులు పట్టించుకోవడం లేదు. పిల్లలకు ఎలాంటి ఇబ్బం దులు జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. తమ వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ తరువాత ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్ వంటి సౌకర్యాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్లీపర్ లకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలని రిటైర్ అయిన తరువాత వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. స్వీపర్లు నిరుపేదలుగా జీవితం గడుపుతున్నారని, వారికి ప్రభుత్వం డబల్ బెడ్ రూం ల ఇండ్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ పాఠశాలలను పరిశుభ్రంగా వుంచడం కోసం రోజుకు 12 గంటలు పనిచే స్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరశురాములు, ఉమాది నాగేశ్వరరావు, ఎస్ కె రసూల్, జానకి, పలువురు స్వీపర్లు పాల్గొన్నారు.

## పీహెచ్సీలో విద్యార్థులకు వైద్య పరీక్షలు.



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని పి హెచ్సి లో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు మాట్లాడుతూ పుట్టిన పిల్లలనుండి 40 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనత లోపం ఉండి అధికంగా రక్తహీనత ఉన్నవారు తొందరగా మరణించడం జరుగుతుందని ఆయన ఈ కార్యక్రమంలో తెలియపరచడం జరిగింది. అందుకే సికిల్ సెల్మియా నిర్మూలన కార్యక్రమం కేంద్రంలో ప్రారంభించడంతో కార్యక్రమాన్ని వైద్యాధికారులతో సహా అందరితో కాన్ఫరెన్స్ హాల్లో ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది.ఈ జాతీయ సికిల్ సేల్ ఎనీ మియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా, జిల్లా కోఆప్షన్ నెంబర్ కాసిం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంబరీష ,సికిల్ సెల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ , జిల్లా ఇమేజినేషన్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్, అయోధ్య పురం వైద్యాధికారి డాక్టర్ యమున, మరియు వైద్య సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమము ఈ నెల మొత్తం పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరీక్ష చేసి చూడబడును అని విద్యార్థులు కూడా అందరూ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా వైద్యాధికారి యమునా తెలియపరచడం జరిగింది.

## కాంగ్రెస్ టికెట్ ఇవ్వకుంటే నువ్వు ఎమ్మెల్యే అయ్యేటోడివా.?

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తుందని వాటన్నిటిని లెక్కచేయకుండా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ రేపు ఖమ్మం గుమ్మంలో అడుగుపెడుతున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర విధివిధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి జనం మద్దతివ్వాలని కోరారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా తెలంగాణ ప్రభుత్వం

### ప్రభుత్వ చిఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు చెందిన అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందినటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 19 మందికి రూ.14,20,000 చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బాధితులకు అందజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకే సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సహాయ నిధిని అందిస్తుందని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్ళీ ఏర్పాటు చేసే విధంగా లబ్ధిదారులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు వేరే రాష్ట్రంలో ఉన్నాయా అని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి చేస్తున్నటువంటి వారిపై నిందలు వేయడం సమంజసం కాదని,కొత్తగా వచ్చినటువంటి వారికి తెలియదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభివృద్ధిలో పోటీ పడలే తప్ప చిల్లర మాటలు మాట్లాడవద్దు అని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్నటువంటి వారికి స్థానికంగా ఉన్న డివిజన్ అధ్యక్షులు, కార్పోరేటర్లు, స్థానిక నాయకుల దృష్టికి తీసుకువస్తే వారు మా దృష్టికి తీసుకొస్తున్నారని అలా చాలామందికి లబ్ధి చేకూరిందని వారంతా బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మరి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, నర్సింగారావు, విజయలక్ష్మి సురేందర్, మానస రాంప్రసాద్, నలబోల సతీష్,కేశవరెడ్డి, సంపత్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మెపా రాష్ట్ర కార్యదర్శిగా అడ్డగుడూరు మండల వాసి



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర (మెపా) రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి జిల్లా,అడ్డగూడూరు మండలం, ధర్మారం గ్రామానికి చెందిన దాసరి వీరన్న ముదిరాజ్ ని నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. శనివారం నాడు జరిగిన మెపా జిల్లా కార్యవర్గ సమావేశంలో నియామకాన్ని మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి పులి దేవేందర్ లు అందించారు అనంతరం నియామకపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా దాసరి వీరన్న ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అభ్యున్నతికి, ముదిరాజ్ విద్యార్థుల ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తున్న మెపా కార్యక్రమాలు నచ్చి తాము జాతికి సేవచేయాలనే తపనతో ఈ బాధ్యతలు తీసుకున్నానని, తనను ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు, ముదిరాజ్ ఎంప్లాయిస్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఉద్యోగ, సాధికారత కోసం మెపా పనిచేస్తుందని అన్నారు. మన జనాభా ఎంతో అంత శాతం చట్టసభల్లో సీట్లు దక్కేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ పంపిణీ సరిగా లేదని, ముదిరాజ్‌లకు బీసీ-డీ గ్రూపుతో చాలా అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన వెంటనే ముదిరాజ్‌లకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. కుల వృత్తితో పాటు అక్షరాస్యతలో కూడా ముదిరాజ్‌లు ముందంజలో ఉండాలని అన్నారు. ముదిరాజ్‌లలో హైస్కూల్‌స్థాయిలో 90శాతం మంది చదువు మానేస్తున్నారని, ఉన్నత విద్యలో రాణించేందుకు ఈ తరం పిల్లలను ఇప్పటికే ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో ఉన్న వారు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పదీరు పాండు ముదిరాజ్, చొప్పరి గణేష్ ముదిరాజ్, బండారి బాలస్వామి ముదిరాజ్,గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్,గుర్రాల రమేష్ ముదిరాజ్,రాజు ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్,శివ ముదిరాజ్,వెంకన్న ముదిరాజ్,రాములు ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్ బాలకృష్ణ ముదిరాజ్,ఊత భాస్కర్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, మచ్చగిరి ముదిరాజ్,చెక్క శ్రీనివాస్ ముదిరాజ్,ఆకుల బిక్షపతి ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## జూన్‌లోనూ భారీగా జీఎస్టీ వసూళ్లు.. రూ.1,61,497 కోట్లు..!

- మొదటి పేజి తరువాయి

నమోదవ్వగా.. ఈ ఏడాది వసూళ్లు 12 శాతం మేర పెరిగాయి. అలాగే, జీఎస్టీ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్లు మార్కు దాటడం ఇది నాలుగోసారి. 2021-22లో తొలి త్రైమాసికంలో జీఎస్టీ సగటు వసూళ్లు రూ.1.10 లక్షల కోట్లు ఉండగా.. 2022-23 తొలి త్రైమాసికానికి రూ.1.51 లక్షల కోట్లకు, 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.1.69 లక్షల కోట్లకు పెరిగినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక తెలుగు రాష్ట్రాల జీఎస్టీ వసూళ్ల విషయానికొస్తే.. తెలంగాణలో రూ.4,681.39 కోట్ల మేర వసూళ్లు జరిగాయి. గతేడాది రూ.3,901.45 కోట్లతో పోలిస్తే 20 శాతం మేర పెరిగాయి. గతేడాది ఏపీలో రూ.2,986.52 కోట్లు వసూళ్లు నమోదవగా.. ఈ ఏడాది జూన్‌లో రూ.3,477.42 కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే 16 శాతం వృద్ధి నమోదైంది. ఎప్పటిలానే మహారాష్ట్ర రూ.26,098.78 కోట్ల (17 శాతం) వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను బుల్దానా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పొంగులేటి అనుచరుల శవాలు కూడా మిగలవు

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ నుంచి బహిష్కృతులైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరబోతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీపై ఆయన నిప్పులు చెరుగుతున్నారు. కేసీఆర్ ను గద్దె దించడమే తన లక్ష్యమని చెపుతున్నారు. ఈ క్రమంలో పొంగులేటికి వార్నింగ్ ఇస్తూ ఖమ్మంలో పోస్టర్లు వెలిశాయి. పొంగులేటి అనుచరుల శవాలు కూడా మిగలవంటూ పోస్టర్లలో హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ పై, మంత్రి పువ్వాడ అజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ పోస్టర్లను ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లు ఖమ్మంలో కలకలం రేపుతున్నాయి. ఈ పోస్టర్లపై పొంగులేటి ఇంకా స్పందించాల్సి ఉంది.

## టీటీడీ ఆలయాలలో యూపీఐ చెల్లింపులకు ఏర్పాట్లు

- మొదటి పేజి తరువాయి

సేవా టిక్కెట్లు, ప్రసాదాలు, అగరుబత్తులు, పంచగవ్య ఉత్పత్తులు, డైరీలు, క్యాలెండర్ కొనుగోళ్లు చేసే భక్తుల సౌకర్యార్థం ఫోన్ పే, క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా యూపీఐ, డెబిట్ కార్డు చెల్లింపులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలతో ముస్తాబైన ఖమ్మం..

- మొదటి పేజి తరువాయి

జనగర్జన సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో అన్ని సిద్ధం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న జనగర్జన సభ కోసం ఖమ్మం నగరం అందంగా ముస్తాబైంది. ఖమ్మం నగరంలో అడుగడుగునా మూడు రంగుల జండాలే దర్శనమిస్తున్నాయి. ఎటు చూసినా.. కాంగ్రెస్ ఫ్లెక్సీలతో సుందరంగా మారింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు, హోర్డింగ్ లతో అలంకరించారు. పట్టణంలో ప్రధాన రహదారులు, చౌరస్తాలు, కూడళ్లు, విద్యుత్ స్థంభాలను కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అంతేకాకుండా పట్టణంలో దాదాపు 45 అడుగుల కటౌట్స్, 20%శ%20 అడుగుల సర్కిల్ హోర్డింగ్ లు, భారీ కటౌట్ లు, పెద్దపెద్ద బెలూన్స్ ఎగరేశారు.

భట్టి విక్రమార్క పాదయాత్ర ఇప్పటికే రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 నియోజకవర్గాల మీదుగా 1360 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. కేసీఆర్ ఏకచ్ఛత్రాధిపత్య రాజకీయాలకు భట్టి విక్రమార్క భరత వాక్యం పలికాడని రాజకీయ వర్గాల్లో ఇప్పటికే బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడుందీ అన్న నోటి నుంచే హస్తం పార్టీనే ఇంకా బలంగా ఉందనిపించాడు. కారులో ఉక్కపోతకు గురవుతున్న నేతలకు, భవిష్యత్ లేక, అవకాశాలు రాని ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ ను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలిపాడు. దీంతో కాంగ్రెస్ లో చేరేందుకు నాయకులంతా ఆసక్తి చూపుతున్నారు. కేసీఆర్ మీద వ్యతిరేకత లేదన్న నోళ్లే%ా% ఇప్పుడు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తరువాత.. కేసీఆర్ కు ఇంక కష్టమే అనిపించడంలో భట్టి విక్రమార్క తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యాడు.

## బీజేపీకి ఇవాళ ప్రజల ఆశీర్వాదం దొరికే సందర్భం ఆసన్నమైంది

- మొదటి పేజి తరువాయి

దాకా గెలవాలని 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అనేక కష్టనష్టాలకోర్చారని, అవమానాలు భరించారని, త్యాగాలు చేశారని వెల్లడించారు. పదవులు లేకపోయినా కాషాయ జెండా పట్టి కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని ఈటల వివరించారు. బీజేపీకి ఇవాళ ప్రజల ఆశీర్వాదం దొరికే సందర్భం ఆసన్నమైందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీని గెలిపించాలనే ఆశను సఫలం చేయడంలో ప్రజల ఆశీర్వాదంతో ఒక సైనికుడిలా పనిచేస్తా... మీకు అండగా ఉంటా అంటూ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి స్పష్టం చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం స్పందించడం లేదు

- మొదటి పేజి తరువాయి

భూములు కేటాయించాలని కోరామన్నారు. భూమికి బదులు భూమి ఇస్తామన్నప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన లేదని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నదాని తెలిపారు. శనివారం హైదరాబాద్ నార్సింగి వద్ద ఓఆర్ఆర్‌పై నిర్మించిన ఇంటర్ చేంజ్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. నార్సింగి వద్ద రూ.29.50 కోట్లతో ఇంటర్ చేంజ్ నిర్మించామని, ఓఆర్ఆర్‌పై ఇది 20వ ఇంటర్ చేంజ్ అన్నారు. త్వరలో మరొకటి అందుబాటులోకి వస్తుందన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు మణిహారంలా ఉందని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఆగస్టులో దాన్ని ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. దేశంలో ఏ నగరానికి లేని ప్రత్యేకత హైదరాబాద్‌కు ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. 100 శాతం మురుగునీటి శుద్ధి చేసే తొలి నగరంగా చరిత్ర సృష్టించబోతున్నదని చెప్పారు.

# మానవత్వం చూపిన తొర్రురు పోలీస్ డిపార్ట్మెంట్

**శుభ తెలంగాణ :** స్థానిక మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో నేడు జరుగుతున్న, గ్రూప్ ఫోర్ పరీక్షల కు హాజరైన, కురవి మండల పెద్దతండా కి చెందిన జగ్గులాల్, సబితా దంపతులకు ఇద్దరికి గ్రూప్ 4 పరీక్ష ఉండి వాళ్ళ 3 నెలల చిన్నారితో సహా పరీక్ష రాయడానికి రాగ చిన్నారి వాళ్ళ నాన్నమ్మ దగ్గర బాగా ఏడుస్తుండటం ఉమెన్ కాన్స్టేబుల్ శ్రీలత చిన్నారిని దగ్గర తీసుకొని లాలించారు, మంచం తెప్పించి చెట్టుకింద పడుకోబెట్టారు. ఈరోజు తొర్రురు నందు 10 కేంద్రాలలో గ్రూప్ 4 పరీక్ష జరుగుతు దాదాపు 4000 అభ్యర్డులు పరీక్ష రాస్తూ అభ్యర్థులకు తోడుగా వచ్చిన వారికీ, అభ్యర్థుల పిల్లలను పట్టుకున్న వారికీ బందోబస్త్ కోసం వచ్చిన తొర్రురు పోలీసులు వారికీ అరటిపండ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భముగా మానవత్వం చూపిన పోలీస్ సిబ్బందిని తొర్రురు డీఎస్పీ రఘు తొర్రురు సి ఐ సత్యనారాయణ ఎస్ ఐ సతీష్, ఎస్ ఐ రాంజీ నాయక్ అభినందించారు.



# గ్రామీణ ప్రాంతాల లో విస్తరిస్తున్న వైద్య సేవలు వాసవి క్లబ్ జిల్లా ఇంఛార్జ్ గౌరీశంకర్

- డాక్టర్స్ డే సందర్భంగా ఇరవై మంది ప్రభుత్వ వైద్యుల కు ఘన సత్కారం



**శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రము లో నిరుపేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేయాలన్న సంకల్పం తో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణం గా నేడు పల్లె దవాఖాన లు,బస్తీ దవాఖానాలు విస్తరించడం తో వైద్య పరిస్థితిలు మెరుగుపడ్డాయని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా. గుండాల మురళీధర్,వాసవి క్లబ్ జిల్లా ఇంఛార్జ్ ప్రొద్దుటూరి గౌరీశంకర్ అన్నారు.డాక్టర్స్ డే ను పురస్కరించుకొని శనివారం వాసవి క్లబ్ తొర్రూరు, వాసవి క్లబ్ వనిత తొర్రూర్ ఆధ్వర్యం లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధి లో వివిధ ఆస్పత్రుల లో పని చేస్తున్న ఇరవై మంది ప్రభుత్వ వైద్యుల ను ఘనం గా సత్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడం లో వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు.ప్రభుత్వ ఆదేశాల తో గ్రామీణ ప్రాంతాల లో సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యుల ను ప్రతి ఒక్కరు ఆదరించాలని, ప్రైవేట్ ఆసుపత్రుల కే పరిమితమై సేవలందిస్తున్న ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల లో వైద్య వృత్తిని కొనసాగిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ వైద్యాన్ని ప్రజల కు చేరువ చేయాలని చెప్పారు.వైద్యుడిని ప్రతి ఒక్కరు భగవంతుని తో సమానంగా కొలుస్తారని, అవసరార్థులకు,నిరు పేదలకు నిస్వార్థమైన వైద్య సేవలు అందిన రోజు మన చదువుల కు సార్ధకత చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్య వృత్తికి సమాజం లో ఉన్న గౌరవం వారి పై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని చెప్పారు.వాసవి క్లబ్ తొర్రూర్ , వాసవి క్లబ్ వనిత తొర్రూర్ అధ్యక్షులు వజినపల్లి అనిల్ కుమార్, దీప అధ్యక్షతన నిర్వహించిన,కార్యక్రమం లో వాసవి క్లబ్ ఐపిసి గోపారపు రామాఉపేందర్, ఆయుర్వేద వైద్యశాల,పిహెచ్ సి ఇంఛార్జ్ వైద్యులు డా.నిరంజని, డాక్టర్ మిరాజ్, క్లబ్ ప్రధాన కార్యదర్శులు చిదిరాల నవీన్ కుమార్,చీదర నీలిమ, కోశాధికారులు చీదర మహేష్, చిదిరాల గీత,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్,వాసవి కన్యక పరమేశ్వరి దేవ స్థాన కమిటీ అధ్యక్షుడు చలువాది సత్యనారాయణ,క్లబ్ ల బాధ్యులు ఇమ్మడి రాంబాబు, చిత్రపు పురుషోత్తం,బిజ్జాల చంద్రకళ,చిదిరాల. అలివేలు,తదితరులు,పాల్గొన్నారు.

# ఖమ్మం లో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయండి

**తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి**



**శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రము ఖమ్మం లో జూలై 2,న జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి పిలుపు నిచ్చారు.శనివారం రోజున వివిధ గ్రామాలు సోమారం,గుర్తూర్, కంఠాయపాలెం,చింతలపల్లి తదితర గ్రామాల లో కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి తిరుగుతు ప్రజల ను కలవడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సమక్షం లో పాలకుర్తి నియోజక వర్గం చెందిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ లో చేరుతున్న సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గం నుండి కాంగ్రెస్ కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం లో కెసిఆర్ నియంతృత్వ పాలన ను అంతమొందించడానికి కాంగ్రెస్ బలోపేతానికై వివిధ జిల్లాల నుండి అగ్ర నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్న సందర్భం గా జరిగేటటువంటి సభ ఇది అని అన్నారు.తెలంగాణ లో ప్రజా సంక్షేమం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.కావున ఇలాంటి సందర్భం లో తెలంగాణ ప్రజల కు సందేశం ఇవ్వడానికి రాహుల్ గాంధీ గారు వస్తున్నారని ఈ సభ కు వేలాది గా ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కార్యకర్తల కు పిలుపు నిచ్చారు కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల కుమార్ ఆయా గ్రామాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల రంగయ్య,వడ్లకొండ కుమారస్వామి,ఏర్పుల బిక్షపతి,అన్వేష్ గౌడ్,సాగర్, నాల్లం ఉపేందర్,మాదాపూర్ శ్రీధర్,అహ్మద్ మధుకర్, కాసాని ఐలయ్య,ప్రశాంత్ గౌడ్,వేల్పుల. మహేందర్,తదితరులు,పాల్గొన్నారు.

# టీ-డయాగ్నొస్టిక్స్ హబ్ కేంద్రాన్ని ప్రారంభించిన వైద్యశాఖ మంత్రి హరీష్ రావు....







**కొండాపూర్,జులై 1,(శుభ తెలంగాణ)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, పీహెచ్ సీ ల ద్వారా చేసే రోగ నిర్ధారణ పరీక్షలను నిర్ధారించే టీ-డయాగ్నొస్టిక్స్ హబ్ కేంద్రాన్ని,శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ ప్రభుత్వ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ నుంచి వర్చువల్‌గా మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు.అనంతరం నవజాత శిశు జనన నూతన వార్డును కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ నందు ఎమ్మెల్యే గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలసి హరీష్ రావు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం టీ-డయాగ్నొస్టిక్స్ శాంపిల్ రవాణా వాహనాన్ని ఎమ్మెల్యే గాంధీ తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గాంధీ,తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా ఎర్రోళ్ల శ్రీనివాస్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్తా,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ షేక్ హమీద్ పటేల్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఊట్ల కృష్ణ, కొండాపూర్ ప్రభుత్వ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ సూపెర్నెంట్ వరదచారీ,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె. బలరాం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల దశరథ్, జంగంగౌడ్, షేక్ చాంద్ పాషా, రూపరెడ్డి,గౌరీ,నిర్మల, నరసింహ సాగర్,రాజు యాదవ్, శ్రీనివాస్ చౌదరి,గువ్వల రమేష్,మల్లెల శ్రవణ్ యాదవ్, బుడుగు తిరుపతి రెడ్డి,సిద్ధిక్ నగర్ ప్రెసిడెంట్ బసవరాజు, రవీ శంకర్ నాయక్,మంగళరావు తిరుపతి పటేల్, రజనీకాంత్,తిరుపతి యాదవ్, సాయి శామ్యూల్ కుమార్,న్యూ పీజెఆర్ నగర్ ప్రెసిడెంట్ వెంకటి,నరేష్ ముదిరాజ్, గణపతి,అశోక్ సాగర్,రమేష్,డా రమేష్, సాగర్ చౌదరి,ఆనంద్ చౌదరి,ఎర్ర రాజు,శ్యామల,గిరి గౌడ్, మధు ముదిరాజ్,సయ్యద్ ఉస్మాన్,హిమామ్, అబేద్ అలీ,ఎండీ జహీర్ ఉద్దీన్, జుబెర్, వసీమ్, సాయి బాబు సాగర్,ఎండి ఖాసీం,సంజీవ,ఈరన్న,వీరేష్, ప్రభాకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రాణదాత అనే పదానికి ప్రతిరూపం డాక్టర్' పెంచలయ్య...







**గత 30 ఏళ్లు గా 70వేల శస్త్ర చికిత్సలు.....**

**ప్రజలకు ఆత్మీయ అప్తుడైన 'డాక్టర్' పెంచలయ్య.**

**70 వేల పైగా శస్త్ర చికిత్సలు.. - ప్రభుత్వ వైద్యుడిగా పలు పురస్కారాలు..**

**-సామాజిక సేవలో 'స్ఫూర్తి'గా - నిలుస్తున్న డాక్టర్ దంపతులు..**

**జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలు**

**రాజన్నసిరిసిల్ల ,జులై 1,(శుభ తెలంగాణ ప్రత్యేక కథనం)**రాజన్న సిరిసిల్ల జిల్లాలో కనిపించే దేవుడిగా డాక్టర్లను పోలుస్తుంటారు.అంతులేని ఆరోగ్య సమస్యలు మనిషినిచుట్టూ ముట్టినప్పుడు వైద్యుడే మానవ రూపంలో ఉన్న దేవుడై ప్రాణాలు నిలబెడతరని ప్రజల నమ్మకం.వర్తమాన సమాజంలోనూ కొందరు డాక్టర్లు తమ సేవలతో ప్రజలకు ఆత్మీయంగా, ఆప్యాయంగా ఎందరి ప్రాణాలనో నిలబెడుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్యుడిగా సేవలందిస్తూ ప్రజలకు ఆత్మీయుడుగానే కాకుండా వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారు డాక్టర్ పంతగాని 'పెంచలయ్య, సర్జన్ గా రికార్డు స్థాయిలో శస్త్రచికిత్స లను చేసి పలు పురస్కారాలను అందుకున్నారు. 'జాతీయ వైద్యుల దినోత్సవం' పురస్కరించుకొని అందిస్తున్న ప్రత్యేక కథనం దేశంలో సేవా భావంతో వృత్తి ఇబ్బందులతో పనిచేసే డాక్టర్లు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూలై 1,1881 లో జన్మించిన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ డాక్టర్ గా ప్రజలకు విశిష్టమైన సేవలను అందించారు.ఆయన అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అందించి గౌరవించింది.జూలై 1.1962 న, ఆయన తుది శ్వాస విడిచారు.ప్రభుత్వం జులై 1 ని జాతీయ వైద్యుల దినోత్సవం గా ప్రకటించింది. ఇది జాతీయ వైద్యుల దినోత్సవ నేపథ్యం..

**మారుమూల పల్లె నుంచి...**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా పామూరు మండలం.దూబాగుంట గ్రామంలో జన్మించిన డాక్టర్ పంతగాని పెంచలయ్య ఐదో తరగతి వరకు స్వగ్రామంలోని చదువుకున్నాడు.సి ఎస్ ఐ హైస్కూల్ పదవ తరగతి వరకు చదివారు.ఇంటర్మీడియట్ కడపలో పూర్తి చేసుకుని కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు.తిరుపతిలో ఎస్వి మెడికల్ కాలేజీలో ఎమ్మెస్ జనరల్ చేశారు.మారుమూలపల్లి నుంచి ఎదిగొర్చి 1994లో తిరుపతి ఎస్వి విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్ పూర్తి చేసి 1996లో ఉద్యోగ బాధ్యతలపై తెలంగాణ లోని ఇప్పటి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రజల వైద్యుడిగా తన ప్రస్తానాన్ని మొదలుపెట్టారు.సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో 1998లో డాక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.అప్పటినుంచి వృత్తినే దైవంగా భావించి ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడంలో తనదైన ముద్ర వేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ట్రైనర్ గా ఉన్న డాక్టర్ పంతగాని పెంచలయ్య ఇప్పటివరకు 50 వేల పైగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన ఏకైక డాక్టర్ గా నిలిచాడు .ప్రభుత్వ ఆసుపత్రుల్లో 40వేల ఆపరేషన్లు చేయగా ప్రైవేట్ లో 30వేల పైగా చేశారు.సిరిసిల్ల ప్రభుత్వ అసుపత్రిలో పదకొండు సంవత్సరాల పాటు పీపీ యూనిట్ అధికారిగా పని చేయడంతో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ సేవలందించారు.ప్రస్తుతం జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆపరేషన్లు నిర్వహించడమే కాకుండా అనేక రకాల శస్త్ర చికిత్సలు చేశారు. సిరిసిల్లలోని స్థిరనివాసం ఏర్పరుచుకొని ఉంటున్నారు. సిరిసిల్ల పట్టణంలో సిరి హాస్పిటల్ ద్వారా డాక్టర్ పెంచలయ్య సతీమణి శోభారాణి వైద్య సేవలను అందిస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా కేంద్రం నుండి సేవలకు పరిమితం కాకుండా సిరి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.పేదరికంతో పైచదువుల కోసం ఇబ్బందులు పడుతున్న ఎంతోమందికి డాక్టర్ దంపతులు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా కేంద్రం నుండి మారుమూల గ్రామాల వరకు ప్రజలు వైద్య దంపతులు సేవలు అందుకున్నవారే.కేవలం వైద్య సేవలకు పరిమితం కాకుండా సిరి ప్రస్తుతం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూన్నారు.పేదరికంతో పైచదువులు కోసం ఇబ్బందులు పడుతున్న ఎంతోనుందికి డాక్టర్ దంపతులు అండగా నిలిచి చేత అందించారు.ప్రజలకు ఆత్మీయ అపుడైన డాక్టర్ పెంచలయ్య వారి అభిమానాన్ని చురగొన్నారు.

**డాక్టర్ పెంచలయ్య ను వరించిన పురస్కారాలు..**

1998లో బెస్ట్ సర్జన్ గా, అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ స్మిత సబర్వాల్ చేతుల మీదుగా ఆవార్డు: అందుకున్నారు.2009లో బెస్ట్ ఎన్ ఎస్ వి సర్జన్ గా రాష్ట్ర మంత్రి చేతుల విధిగా అవార్డును అందుకున్నారు.2013లో ఉత్తమ సూపరింటెంట్, 2017, 2018లో బెస్ట్ ఎన్ఎ ఎస్వీ సర్జన్ గా అవార్డులు అందుకున్నారు.ప్రస్తుతం ఇండియన్ మెడికల్ అసోసియేన్ రాజన్న సిరిసిల్ల జిల్లా బాధ్యతులతో పాటు రాష్ట్రస్థాయిలోను సేవలను అందించారు.






# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు అందజేయాలి.



- స్వయంగా మంత్రి సత్యవతి రాథోడ్ కేటీఆర్ తో తీపి కబురు చెప్పిస్తానన్న మాటలు నీటి మూటలేనా....?
- యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య
- మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేష్.

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు అందజేయాలని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేష్ లు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్, మాదిగ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లోని జర్నలిస్టులకు కేటీఆర్ నోటి నుండి తీపి కబురు చెప్పిస్తానని మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పిన మాటలు నీటి మూటలేనా అని విమర్శించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చి జర్నలిస్టులకు తీపి కబురు అందజేస్తాడని ఆశించిన జర్నలిస్టులకు మొండి చేయి చూపించదమే కాకుండా... మహబూబాబాద్ లో నిర్వహించిన సమావేశంలో కనీసం జర్నలిస్టుల పేరును కూడా ప్రస్తావించకుండా సమావేశాన్ని ముగించడం పట్ల జర్నలిస్టులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తుంటే పోలీసులు వారించడంతో సభా ప్రాంగణం ఉద్రిక్తంగా మారిందని.. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉండి జర్నలిస్టులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. అలాగే ఇటీవల పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొంతమంది జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి మరి కొంతమందికి రెండవ విడత అంటూ మభ్యపెట్టడం సరికాదని.. మిగతా 25 మందికి కూడా వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి మహబూబాబాద్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేటీఆర్ కు తగిలిన జర్నలిస్టుల నిరసన సెగ తగిలినట్టు రాష్ట్రమంతా ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టులు చేను రామకృష్ణ,దుర్సోజు వీరాంజనేయులు, బాణాల బిక్షపతి, బొచ్చు మురళి, కుక్కల కృష్ణ, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



**శుభ తెలంగాణ :**జిల్లాలో చేపట్టిన గ్రంథాలయాల అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యక్రమాలపై జిల్లా చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తో కలిసి అధికారులతో ఆయన సమీక్షించారు శంషాబాద్, ఆమనగల్ మాతన గ్రంథాలయ భవనాలు పూర్తి కావచ్చాయని అధికారులు తెలుపగా వాటిని త్వరిత గతిన ప్రారంబించడానికి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొత్తూరు, షాబాద్ గ్రంథాలయ భవనాల నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతుండడం పట్ల ఆయన ఇంజనీర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసారు. పనులు వేగంగా పూర్తి చేయకుంటే సంబంధిత కాంట్రాక్టర్లపై తగ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. వనస్థలిపురం, మాడ్గులలో నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనాయని టెండర్ల ప్రక్రియ జరుగుతు న్నదని చెప్పారు. చేవెళ్ల, మొయినాబాద్, కొందుర్గు, ఇబ్రహీంపట్నం, శేరిలింగంపల్లి నూతన భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని త్వరలో మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా ప్రారంబించనున్నట్లు జిల్లా చైర్దెన్ సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు.జిల్లాలో మరో 30 పఠన మందిరాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ అదనపు డైరెక్టర్ అపర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత





**శుభ తెలంగాణ :**గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం ఇరు రాష్ట్రాల అధికారులు కలిసి 14 గేట్లను ఎత్తి దిగువన ఉన్న గోదావరి నది లోకి నీటిని వదిలారు .బాబ్లీప్రాజెక్టు గేట్లు ఎత్తి వర్షకాల సమయంలో నీరు దిగువకు విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై 1 నుంచి అక్టోబర్ 28 వరకు గేట్లను తెరిచే వుంచుతారని అధికారులు తెలిపారు.దీని ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరే అవకాశం ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ఈఈ వెంకటేశ్వర్లు, సిడబ్ల్యుసి ఎస్డిఈ ప్రజీత్, ఎస్సారెస్పీ ఈఈ ఎం.చక్రపాణి , ఏఈఈ వంశీ, బాబ్లీ ప్రాజెక్టు ఈఈ బాన్సొడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ ::**చింతపల్లి మండల కేంద్రం మాల్ పట్టణ కేంద్రంలో శ్రీ పగడాల ముత్తు పుట్టినరోజున వేడుకలు ఘనంగా చేశారు పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం రక్తదానం చేశారు వేడుకలలో పాల్గొన్నావారు నెల్వాలపల్లి ఉపసర్పంచ్ పొలగోని వినోద్ తదితరులు పాల్గోన్నారు

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి





**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండల కేంద్రంలోని ముస్తఫా కాలనీకి చెందిన శ్రీ చైతన్య స్కూల్ 10 తరగతి విద్యార్థి షేక్ ఉమర్ యాసిన్(14) సాయిబాబా గుడి ఎదురుగా రోడ్డు శివారులో ఉన్న అలిగేర్ లో చెక్ డ్యాం నీటిలో శుక్రవారం ఈతకు వెళ్లి మడుగులో పడి గల్లంతయ్యాడు. దీంతో బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై రమాదేవి గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టారు శుక్రవారం అర్థరాత్రి అవటంతో శనివారం తెల్లవారుజామున మళ్లీ గాలింపు చర్యలు చేపట్టగా మృత దయ్యం లభ్యమయింది కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించారు. దీంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి...

**బడి ఉంటే బతికేవాడు**

స్థానికులు , బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పోడు భూముల పట్టాల పంపిణీ సందర్భంగా ఐటీ, పురపాలక మంత్రి కేటీఆర్ రాకతో శుక్రవారం విద్యార్థులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆ పాఠశాల బస్సులను మీటింగ్‌కు ప్రజలను తరలించడానికి జిల్లా అధికారులు ఉపయోగించడంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది..

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

- కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహా రెడ్డి
- మహేశ్వరం (కిరణాలు)



**శుభ తెలంగాణ :**మొక్కలు నాటడం వలన మానవ మనుగడకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ సంజీవల్ల రాఘవ అన్నారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తో కలిసి సందర్శించి మొక్కలు నాటారు. తెలంగాణ వ్యాప్తంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొక్కలు నాటుతున్నారని తద్వారా 24% ఆవరించి ఉన్న పచ్చదనం 33% పెరిగిందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు పాలకవర్గానికి మొక్కలు నాటడం మరియు సంరక్షిస్తున్న విధానం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్ నాయకులు భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని సర్కస్ ఫీట్లు వేసిన.. బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయం - మంత్రి వేముల

- పేదలు,రైతులు రెండు కండ్లుగా కేసిఆర్ పాలన
- కేసిఆర్ దార్శనికపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి..ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుతున్నాయి
- దేశ వ్యాప్తంగా తెలంగాణ మోడల్ అభివృద్ధి కావాలనే డిమాండ్ పెరుగుతోంది
- కాంగ్రెస్,బీజేపీ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదు
- పచ్చగున్న తెలంగాణ మీద బీజేపీ విషం చిమ్ముతుంది..కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది
- కేసిఆర్ నాయకత్వమే దేశానికి, రాష్టానికి శ్రీరామ రక్ష
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి

**శుభ తెలంగాణ :**పేదలు,రైతులు రెండు కండ్లుగా కేసిఆర్ పాలన సాగుతోందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.కేసిఆర్ జనరంజక పాలన,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అబివృద్ధికి ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ కు చెందిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తీగల సంతోష్ అతని అనుచరులు హైదరాబాద్ లో శనివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడాతూ..**

బాల్కొండ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దయతో అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని మంత్రి అన్నారు. సాగునీటి రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు,మౌళిక సదుపాయాల కల్పన,మెరుగైన వైద్య సేవలు,బి.టి రోడ్లు,గ్రామాల్లో సి.సి రోడ్లు,సంక్షేమ పథకాలతో బాల్కొండ నియోజకవర్గం సుభిక్షం అయిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా చెప్పారు.కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని,ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుతున్నాయని,అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఎదిగిందన్నారు. రోజు రోజుకు దేశ వ్యాప్తంగా తెలంగాణ మోడల్ అభివృద్ధి కావాలనే డిమాండ్ పెరుగుతోందన్నారు. "అబ్ కి బార్ కిసాన్ సర్కార్" అంటూ దేశ మార్పు కోసం బయలుదేరిన కేసిఆర్ కి ప్రజల్లోంచి విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల 10 ఏళ్లుగా పాలిస్తున్న బీజేపీ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేసిఆర్ నాయకత్వంలో పచ్చగున్న తెలంగాణ మీద బీజేపీ విషం చిమ్ముతుందని,కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఎవరెన్ని సర్కస్ ఫీట్లు వేసిన.. బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు. ఏది ఏమైనా కేసిఆర్ నాయకత్వమే దేశానికి, రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మంత్రి వేముల పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల జడ్పీటిసి బద్దం రవి,ఎంపిపి శివలింగు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలియా,ఉపాధ్యక్షుడు సుభాష్, సుంకెట్ సర్పంచ్ కదారి శ్రీనివాస్,ఉప సర్పంచ్ పృథ్వీ,గ్రామ శాఖ అధ్యక్షుడు కె. పరమేష్,బిఆర్ఎస్ నాయకులు సందీప్,పిట్ల సత్యం,మాజి ఎంపిటిసి నవీన్,కదారి రవి,ఆరిఫ్,సుంకేట్ వార్డు సభ్యుడు ఓంకార్,సొసైటీ వైస్ చైర్మన్ చిరంజీవి,కే.చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన రైతులను మోసం చేసి, అక్రమ పట్టాను పొందిన కౌలు రైతు.

**గిరిజన భూములను కబ్జాచేసిన ఎంపిటిసి కుటుంబ సభ్యులు.. ఎదురు తిరిగిన గిరిజన రైతులు.**

**అగ్రకుల అహంతో గిరిజనులను బెదిరింపులకు పాల్పడుతున్న ఎంపీటీసీ కుటుంబ సభ్యులు.**

**శుభ తెలంగాణ :**రాష్ట్రంలో ఓ వైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, అభివృద్ధిలో పేరిట దళితుల భూములు లాగేసుకుంటుండగా మరోవైపు అధికార పార్టీ నాయకులు గిరిజనుల భూములు లాగేసుకుంటున్నారని జిల్లాలో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాజాగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నెపల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 245,246 లో గల నాలుగున్నర ఎకరాల వ్యవసాయ భూమిని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ కుటుంబ సభ్యులు గిరిజన రైతుల వ్యవసాయ భూమిని కబ్జా చేసి అక్రమ పట్టా చేయించుకున్నారు. దీనిపై రెవెన్యూ, పోలీసులకు పిర్యాదు చేసి సమస్య పరిష్కారం కాకపోవడంతో విసిగి విసిగి పోయిన గిరిజన రైతులు శనివారం కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలివెల్లి వ్యవసాయ భూమిలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నించారు. అడ్డుకున్న ఎంపీటీసీ కుటుంబ సభ్యులకు గిరిజన రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది.

ఈ సందర్భంగా బాధిత రైతులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ తన తండ్రి హచ్యా నాయక్ కటిక దరిద్రంలో ఉండి పూట గడవని స్థితిలో అప్పటి టిడిపి ప్రభుత్వంలో పంపిణీ కాబడిన డీజిల్ ఇంజన్ల శిస్తును చెల్లించడానికి గాను అనుమాండ్ల నారాయణరెడ్డి అనే రైతుకు కౌలుకు ఇవ్వడం జరిగిందని, తదనంతరం కుటుంబ పెద్దలు మరణించడంతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం జరిగిందని, కాలక్రమేన లీజు తీసుకున్న నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా పట్టాను చేయించుకున్నారని ఇదే విషయమై నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను నిలదీయగా భూమి తనదేనని ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత కొన్ని ఏళ్లుగా పోలీసు రెవెన్యూ కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి విసుగు చెందిన గిరిజన రైతులు సంబంధిత వ్యవసాయ భూమిలో ట్రాక్టర్లతో దున్ని గుడిసెలు వేసేందుకు పూనుకున్నారు. అధికార పార్టీ పేరు చెప్పుతూ అగ్రకుల అహంతో గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ నాలుగున్నర ఎకరాల భూమిని కబ్జా చేసి , గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, తప్పుడు ధ్రువీకరణలతో రికార్డులను తారుమారు చేసి గిరిజనుల జీవితాలతో ఆటలాడుతున్న ఎంపిటిసి కుటుంబ సభ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కాగా గిరిజన రైతులకు మద్దతుగా గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు %ఇఇఇఇ%, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు %ఇఇఇఇఇ% మద్దతు పలికుతూ గిరిజనుల రైతులకు న్యాయం చేయాలని లేని పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com